తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
తేదీ : 06.11.2016

Rc. No. 202/R & T/Rect.2/2016-9

# పత్రికా ప్రకటన

పోలీస్ విభాగంలో యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్),(స్త్రీలు, పురుషులు) 3216 పోస్టులు, యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (ఏ.ఆర్)(స్త్రీలు, పురుషులు) 1067పోస్టులకు, ప్రిజన్ & కరక్షన్ డిపార్టుమెంటులో వార్డర్ (పురుషులు) 240 పోస్టులు, వార్డర్ (స్త్రీలు) 25 పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ Rc. No. 202/R & T/Rect.2/2016 తేదీ 22.07.2016న జారీ చేయడం జరిగింది.

2. ప్రిలిమినరీ రాత పరీక్ష వివిధ కేంద్రాలలో 06.11.2016 తేదీన ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 1 గం. వరకు జరిగింది.

3. 4,31,815 హాల్ టిక్కట్లు జారీ అయ్యాయి. 3,86,514 మంది అభ్యర్థులు ప్రిలీమినరీ రాత పరీక్షకు హాజరయ్యారు. 45,301 అభ్యర్థులు అబ్సెంట్ అయ్యారు. 89.5% అభ్యర్థులు హాజరయ్యారు.

4. నవంబర్ 6, 2016వ తేదీ మధ్యాహ్నం 1.గం.కు సేకరించిన సమాచారమిది. జిల్లాల వారిగా, కేంద్రాల వారిగా సమాచారాన్ని తర్వాత అందజేయడం జరుగుతుంది.

5. ప్రశ్నాపత్రాల సీరిస్ ఏ,బి,సి, & డి లకు జవాబుల కీ వెబ్ సైటు recruitment.appolice.gov.in లో 6.11.2016వ తేదీ, రాత్రి 8 గం.లకు అప్‌లోడ్ చేయడం జరుగుతుంది. అభ్యర్థులు జవాబుల కీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

6. వివిధకేంద్రాల్లో జరిగిన రాతపరీక్షలో వేలిముద్రలు సేకరించడం ఇదే మొదటిసారి. ఇలా సేకరించిన బయోమెట్రిక్ డాటాను తర్వాత ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు, రాతపరీక్షల సందర్భంగా ఉపయోగించడం జరుగుతుంది.

7. బయోమెట్రిక్ డాటా సేకరించడానికి 3100 హ్యాండ్‌హెల్డ్ పరికరాలు, వాటితో పాటు ఫింగర్ ప్రింట్స్ స్కానర్లు /ఉపయోగించడం జరిగింది. జిల్లాలకు చెందిన 300 మంది ఐ.టీ.కోర్ టీముల సభ్యులు, 50 మంది ఫింగర్ ప్రింట్ బ్యూరోసిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. దీనివల్ల పరీక్షల్లో ఒకరికి బదులు మరొకరు రావడం, మోసగించడానికి ప్రయత్నించడం, మాల్ ప్రాక్టీసు వంటివి జరిగే అవకాశాలు లేవు.

8. పరీక్షలు జరిగే ప్రదేశాల్లో సి.యస్.పీలు, యస్.యస్.పీలు, స్థానిక పోలీసులు, కాలేజీ సిబ్బంది పాల్గొని మొత్తం ప్రక్రియ శాంతియుతంగా జరిగేలా చూశారు.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్